# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)
**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**
డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్క్యులర్ నెం.25/2020 తేది. 12-01-2020

## సంక్రాంతి పండుగ మరియు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలతో.

కామ్రేడ్స్,

1) బి.ఎస్.ఎన్.ఎల్.లో సగానికి సగం ఉద్యోగులు వి.ఆర్.ఎస్.కు ఆప్షన్ ఇచ్చియున్నారు. తేది. 31-01-2020 తర్వాత బి.ఎస్.ఎన్.ఎల్.ను నడిపించటానికి, మిగిలియున్న ఉద్యోగులతో పని చేయించాల్సి యుంటుంది. చాలా ప్రదేశాలు ఖాళీగా యుండే పరిస్థితి వస్తుంది. మరియు ల్యాండ్ లైనులు, బ్రాండ్ బాండ్ కనెక్షనులు, ఎఫ్.టి.టి.హెచ్. కనెక్షన్‌లు నిచ్చుట, బి.టి.ఎస్.లను చూసుకొనుట, సి.ఎస్.సి.లను నడిపించుట మొదలగు పనులను చేయుటకు కార్పోరేట్ ఆఫీసు తాత్కాలికంగా (మూడు నెలల) తేది. 31-01-2020 తర్వాత మిగిలియున్న స్టాఫ్‌తో పని చేయించటానికి విధివిధానాలు తేది. 27-12-2019 న అన్ని సర్కిల్‌లకు తెలియచేసింది. ఇప్పుడున్న రెండు జిల్లాలను కలిపి బిజినెస్ ఏరియాగా గుర్తిస్తారు.

1. **టి.టి./ఎ.టి.టి.లకు రూరల్‌లో అయితే 500 కనెక్షన్‌లు చూడాలి, అర్బన్‌లో అయితే 1000 కనెక్షన్‌లు చూడాలి.**
2. **జె.ఇ./టి.టి.ఎ రూరల్‌లో 1000 కనెక్షన్‌లు చూడాలి, అర్బన్‌లో అయితే 3000 కనెక్షన్‌లు చూడాలి.**
3. **ఎస్.డి.ఒ.టి. సెక్షన్, ఒక ఎస్.డి.ఇ. రూరల్‌లో 2500 కనెక్షన్‌లు + 25 బి.టి.ఎస్. లు చూడాలి. ఒక ఎస్.డి.ఇ (అర్బన్)లో 7500 కనెక్షన్‌లు చూడాలి. మరియు ఒక ఎస్.డి.ఇ. 125 బి.టి.ఎస్.లు (అర్బన్) చూడాలి.**
4. **ఎస్.డి.ఇ. (కేబుల్స్) 11000 కనెక్షన్‌లు చూడాలి. లేదా రెవెన్యూ ఆదారంగా ఒక జిల్లాలో 11000 కనెక్షన్‌లు తక్కువ యున్నా గాని చూడాలి.**
5. **రూరల్‌లో ఒక డి.ఇ. గారు 7500 కనెక్షన్‌లు + 75 బి.టి.ఎస్.లు చూడాలి. అర్బన్‌లో అయితే మాత్రము 21000 కనెక్షన్‌లు చూడాలి. 450 బి.టి.ఎస్.లను ఒక డి.ఇ. గారు చూడాలి.**
6. **ట్రన్స్‌మిషన్ సెక్షన్ రెండు జిల్లాలకు ఒక డి.ఇ. గారు యుంటారు. రూరల్‌లోని ట్రాన్స్‌మిషన్ సెక్షన్ డి.ఇ. (రూరల్) చూడాలి.**
7. **రెండు జిల్లాలకు సి.ఎస్.సి.లు ఎక్కడ అవసరము యుంటుందో చూసి సి.ఎస్.సి.లను నడిపించాలి. వారు సేల్స్ సెక్షన్‌ను కూడా చాడాలి. సేల్స్ & మార్కెటింగ్‌కు ఎస్.డి.ఇ.ని నియమిస్తారు.**
8. **జె.టి.ఒ./జె.ఇ.లను ప్లానింగ్ సెక్షన్‌లో యుంచాలి. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్‌లలో మాత్రం పోస్టు చేయకూడదని చెప్పారు. ఎందుకంటే ఇ.బి. వర్క్‌లకు ఒక ఎస్.డి.ఇ.ని నియమిస్తారు.**

2) పైన తెల్పిన విధానమును నడిపించుటకు బిజినెస్ ఏరియా విధానమును కార్పోరేట్ ఆఫీస్ తేది. 17-10-2019న తెలియజేసింది. దాని ప్రకారము రెండు జిల్లాలకు ఒక జి.ఎం. యుంటారు. జి.ఎం. ఎక్కడైతే యుంటారో దానిని బిజినెస్ ఏరియాగా గుర్తిస్తారు. అప్పుడు రెండవ జిల్లాను డి.జి.ఎం./టి.డి.ఎం.(/టి.డి.ఇ. గార్లు ఇన్‌చార్జిలుగా యుంటారు. దేశంలో 198 బిజినెస్ ఏరియాలున్నావి. ఇది రెవెన్యూ ఆధారంగా నిర్ణయిస్తారు. 30 కోట్ల ఆదాయమున్న రెండు జిల్లాలను బి.ఎ.గా యుంటుంది. దీనిని అనుసరించి చిన్న చిన్న జిల్లాలను కలిపి బిజినెస్ ఏరియాగా గుర్తించగలరు. తెలంగాణాలో 5 బి.ఎ.లు ఉంటవి. (1) హైదరాబాద్ జిల్ల (2) ఆదిలాబాద్ + నిజామాబాద్ (3) కరీంనగర్ + వరంగల్ (4) ఖమ్మం + నల్లగొండ (5) మహబూబ్‌నగర్ + సంగారెడ్డి. జి.ఎం. ఎక్కడైతే యుంటాడో రెండు జిల్లాల ఉద్యోగుల సర్వీసు బుక్‌లు అచ్చటనే యుంటావని గుర్తించాలి. హెచ్.ఆర్./ఫైనాన్స్/ప్లానింగ్ మరియు అవసరమున్నవి కొనటం జి.ఎం. గారి బాధ్యత. రెండవ జిల్లా టి.డి.ఎం/టి.డి.ఇ.లు జి.ఎం.కు ఆ జిల్లా పరిస్థితులు తెలియచేస్తూ పని చేయాలి. ఆ జిల్లాలో ముఖ్యంగా మార్కెటింగ్ విభాగమును జాగ్రత్తగా చూడాల్సి యుంటుంది. రెవెన్యూ పెంచుటకు సలహాలు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. [redacted].

ఇకపోతే ఎస్.ఎస్.ఎ. క్యాడర్లకు ట్రాన్స్‌ఫర్లు తక్కువగా యుంటావి. జిల్లాలో స్టాప్ లేని ప్రదేశాలకు ఉన్న వారిని నియమించే అవకాశము యుంటుంది. ఒక వేళ ఒక జిల్లా నుండి అంటే బిజినెస్ ఏరియాలో వేరే జిల్లాకు వెళ్లాల్సి వుంటే ఆప్షన్ ఇచ్చి వెళ్ళవచ్చును. అకౌంట్స్ సెక్షన్ రెండు జిల్లాలలో ఉండే పరిస్థితి ఉంటుంది. సి.ఎస్.సి.లను మాత్రము నడిపించాలని, రెవెన్యూను పెంచటానికి మార్కెటింగ్ / సేల్స్ సెక్షన్‌లకు ప్రాముఖ్యం ఇస్తారు.

ఈ పద్ధతి సజావుగా నడవటానికి ముందుగా వి.ఆర్.ఎస్.లు తీసుకున్న వారిని ఔట్ సోర్సింగ్ విధానముతో నడిపించాలని ఆలోచన యున్నది. ఔట్‌డోర్ నెట్ వర్క్స్‌లో బయటి వారితో ఔట్ సోర్సింగ్ విధానము ద్వారా పనులు చేయిస్తారు. (స్వీపింగ్, క్లీనింగ్, డిగ్గింగ్ మొదలగునవి).

3) పూర్వంలాగా జి.ఎం. హెడ్ క్వార్టర్స్‌లోనే టెండర్‌లను కూడా పిలిచి పనులు చేయించటానికి మార్గాలు సులభతరం కాగలదు. 70,000 పైగా ఉద్యోగులు పి.ఆర్.ఎస్. ద్వారా తేది. 01-02-2020 నుండి వెళ్ళి పోతున్నారు. అన్ని సర్కిలలో మన నెట్‌వర్క్ యున్నది. దానిని నడటిపించటము కష్టమైనపనే. కానీ సాధ్యం కానిదంటు యుండదు. పని చేసే మరియు చేపించే విధానముపై ఆధారపడి యుంటుంది. కావున రెండు, మూడు నెలల కొంత ఇబ్బందిగా మారవచ్చును. వినియోగదారులను రక్షించుకొనుట మరియు పోటీ రంగంలో నిలదొక్కుకొని ఉంటేనే కంపెనీకి భవిష్యత్తు యుంటుందని గ్రహించాలి. "కట్టె పెత్తనం కన్నా పని పెత్తనంకు విలువ యుంటుంది" ఇది అందరు గుర్తించుకోవాలి. పని విధానంలో చాలా మార్పులు రావాలి. దానికి తగ్గట్టుగా మేనేజ్‌మెంట్ తన బాధ్యతలను తెలుసుకుంటే బి.ఎస్.ఎన్.ఎల్.కు మంచి జరుగుతుంది. తేది. 27-12-2019న సంచార్ సేవా పదక్ -2018 లను ఇవ్వటానికి డి.ఒ.టి. సెక్రటరీ గారు ముఖ్య అతిథిగా వచ్చారు. వారు తన ప్రసంగంలో సి.ఎం.డి. బి.ఎస్.ఎన్.ఎల్. గారికి రెండు మార్లు గుర్తు చేస్తూ "వి.ఆర్.ఎస్.లో వెళ్ళిన ఉద్యోగులకు ఎలాంటి కష్టము కలుగ కుండా చాడాల్సిన బాధ్యత మీదని తెలియజేశారు" కావున అంత మంచే జరుగునని ఆశిద్దాము.

ముఖ్యముగా వి.ఆర్.ఎస్.లో వెళ్ళిన వారికి నిర్ణయించిన తేదీలలో వారికి రావాల్సిన బెనిఫిట్స్‌లు రావాలి. అప్పుడే వారు డి.ఒ.టి./బి.ఎస్.ఎన్.ఎల్.లో చేసిన సర్వీసునకు విలువ యుంటుంది.

రూరల్‌లో మన బి.టి.ఎస్.ల పరిస్థితి ఘోరంగా యుంటుంది. బి.టి.ఎస్. చుట్టూ పొదలు, పాములు, కరెంట్ వైర్లు యుంటావి. వాటిపై శ్రద్ధ వహిస్తే కొంత మంచి జరుగుతుంది.

మార్పులు సహజం, కాని దానికి కనుగుణంగా పై నుండి క్రిందికి ఆలోచన సరళి మారాలి అప్పుడే బి.ఎస్.ఎన్.ఎల్.కు మంచి రోజులు. ముఖ్యంగా ఇంత జరుగుచున్నప్పుడు కనీసం గుర్తింపు యున్న యూనియన్/అసోసియేషన్ లతో బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ ఒక్క సారి కూడా చర్చించలేరు. తెలుసుకోవాలి, ఒంటెద్దు పోకడ విధానము లాగ ఉన్నది.

4) ఫిబ్రవరి తర్వాత వేజ్ బిల్లు తగ్గుతుంది వాస్తవము. దాని వల్ల కంపెనీ పై కొంత భారము తగ్గుతుంది. మరి మార్కెట్‌లో పోటీ పడాలంటే 4జి స్పెక్ట్రమ్ కావాలి, ప్రైవేట్ వారు 5జి స్పెక్ట్రమ్‌కు వెళ్ళుచున్నారు. ఎం.డి.ఎఫ్. నుండి పిల్లర్ వరకున్న మన కేబుల్ పరిస్థితి తెలుసు మరి దానిపై ఒక ఆలోచన లేకుండా ఔట్ సోర్సింగ్ తెచ్చినచో ఫలితాలు ఎలా ఉంటాయి? కావున మనందరము వేచి యూడాల్సిందే?

5) తేది. 01-01-2020 నుండి ఐ.డి.ఎ. 5.3% పెరిగంది. అంటే మొత్తం 152 % + 5.3 % 157.3% జనవరి నుండి వస్తుంది.

6) బి.ఎస్.ఎన్.ఎల్. రివైవల్ ప్లాన్‌లో మొదటి అంశము వి.ఆర్.ఎస్. వలన 78569 మంది ఉద్యోగులు తేది. 31-01-2020 తర్వాత విధులకు రారు. ఇప్పుడిప్పుడే పైన తెల్పిన ప్లాన్‌లో ల్యాండ్ మానిటైజేషన్ రెండవది. బి.ఎస్.ఎన్.ఎల్. కు లక్ష కోట్లకు పైగా ఆస్తులున్నావి. ముందు 14 ప్రదేశాలను గుర్తించి అమ్మటానికి ముహూర్తము ఖరారు చేస్తున్నారు. దాని వల్ల 20,000 కోట్లు రాగలవు. 5జి స్పెక్రమ్‌కు వేలము ప్రకటిస్తున్న కేంద్ర ప్రభుత్వము బి.ఎస్.ఎన్.ఎల్.కు 4 జి స్పెక్ట్రమ్ ఇవ్వటంలో జాప్యం చేయటంలో అర్థమేమిటనేది ప్రశ్నగా యున్నది? బి.ఎస్.ఎన్.ఎల్. యొక్క మనుగడ బలంగా మారాలంటే 4జి, 5జి స్పెక్ట్రమ్‌లు వస్తేనే మార్కెట్‌లో పోటీలో యుంటామనేది నగ్నసత్యం.

కామ్రెడ్, ప్రస్తుత పరిస్థితులలో మనమందరము చాలా జాగరుకతగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. మరియు బి.ఎస్.ఎన్.ఎల్.ను రక్షించుటకు అందరము కలిసి కట్టుగా ఉండాలని, కోరుతున్నాము.

*ఉద్యమాభివందనములతో...*

*వి.ఆర్.ఎస్. తీసుకుంటున్న మిత్రులందరికి శుభాకాంక్షలు తెలుపుతూ...*

(ఎ.రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. - జిందాబాద్ / కార్మికుల ఐక్యకత - వర్థిల్లాలి / బి.ఎస్.ఎన్.ఎల్. లాంగ్ లీవ్**